# లోకకల్యాణం ఆనందారామం

కేశవస్వామిఆలయంలో మహాయజ్ఞం జరుగుతోంది. లోకకల్యాణార్థం స్వామి జయానంద యజ్ఞం చేస్తున్నారు. వేదమంత్రాలతో హోమాలు జరుగుతున్నాయి. కాస్త ఐశ్వర్యం మూటకట్టుకుందామనే ఆశతో, జనం తండోపతండాలుగా వస్తున్నారు. పట్టుచీరల రెపరెపలు వదలిపోయిన మల్లెపూల మాగిపోయిన వాసనలు-అరుగుమీద కూచుని సహస్రనామార్చనలకూ, అష్టోత్తరాలకు టిక్కెట్లు అమ్ముతోన్న స్వామివారి అనుచరులూ - కాస్త దూరంగా స్వామివారి బస్సు - ఆ బస్సు డ్రైవరూ, బస్‌లో పేకాడుకుంటోన్న బస్సుసిబ్బందీ, పట్టువంచెలతో, టెర్లీన్ పేంట్లతో, జుబ్బులు పైజామాలతో, రకరకాల అవతారాలతో ఉన్న మొగవాళ్ళూ-చాలా హడావుడిగా వుంది వందిక్కతో ఏర్పాటు చేసిన ఆ యజ్ఞశాల.

స్వామి ప్రవచనం ఇస్తున్నారు-

"ఈ లోకమంతా మిథ్య—అంతా మన మనసు కల్పిస్తున్న ఇంద్రజాలం-బాహ్య సుఖాలకు ప్రాధాన్యం ఇవ్వకూడదు-అంతర్ముఖత్వం అలవరచుకోవాలి — అహం బ్రహ్మాస్మి - మనం పరమాత్మ స్వరూపాన్ని చూడగలగాలి! అదే శాంతి! దానికి సాధన అవసరం-కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యాది అరిషడ్వర్గాలను జయించాలి— పిపీలికాది బ్రహ్మపర్యంతం అంతా బ్రహ్మస్వరూపమే అని అర్థంచేసుకోవాలి! చీమనూ, దోమనూ కూడా ప్రేమించాలి!

"తనయందు సకల భూతములందు సమహితత్వంబున నెగడు.... ప్రహ్లాదుడే మన కాదర్శం కావాలి!"

ఇలా చెప్పుకుపోతున్నారు స్వామిజీ! సభ్యులంతా వింటున్నారో లేదో, కానీ, అలవాటుగా తలలూపేస్తున్నారు - సర్వమానవులనూ సమానంగా ప్రేమించాలనే ఆ స్వామీజీ పక్కన అగ్రస్థానంలో కూచున్నారు శ్రీనివాసా ఎంటర్ ప్రైసెస్ మేనేజరు శ్రీ శ్రీనివాసరావుగారు-ఈ యజ్ఞం ఏర్పాటు చేసినది ఆయనే! స్వామివారికి ప్రియభక్తులు! పట్టుపంచె! పెద్దాపురం సిల్కు లాల్చీ!.... వేళ్ళకు వజ్రపు వుంగరాలు! మెడలో బంగారు గొలుసు!... భక్తిపారవశ్యంతో ఊగిపోతూ జగన్మిథ్యాత్వాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నారు.

ఆ సభలో అందరికంటె యెక్కువగా వూగిపోతున్న మరొకవ్యక్తి వున్నాడు. అతడు పరమేశం — పరమేశ్వరుడిలాగా అతడు కావాలని బూడిద అలంకరించుకోలేదు కాని, అతడి వళ్ళంతా దుమ్ముకొట్టుకుపోయి వుంది. అతడు ఊగిపోతున్నది భక్తితోకాదు భయంతో-పారవశ్యంతోకాదు-ఆందోళనతో- ఈ జగత్తు అంతా మిథ్యా? అది నిజమైతే ఎంత బాగుండును? ఇల్లూ-సంసారమూ ఖర్చులూ-ముఖ్యంగా రోగంతో బాధపడుతున్న కూతురు-అన్నీ మిథ్య అయితే ఎంత బాగుండును! అబ్బ! ఎలా చూసింది కూతురు మనసు తరిగేసేలా .... "మందు తేలేదా నాన్నా! గుండెల్లో బాగా నొప్పిగా వుంది నాన్నా!" అంది.

తను ఏం చెప్పగలడు? "తెస్తానమ్మా! మంచిమందు....నీ నొప్పి పూర్తిగా తగ్గిపోయేమందు... తెస్తాను" అన్నాడు. తన మాటలకి ఆ పసిపిల్ల ధైర్యం తెచ్చుకొంటుందనుకున్నాడు. కానీ, ఎంత మాటంది! "నాన్నా! ఒక్కసారే హాయిగా చచ్చిపోయే మందేదైనా లేదా నాన్నా!" అంది.

గతుక్కుమన్నాడు-ఆ మాట వింటూనే కూతురి మీద పడి భార్య ఘొల్లున ఏడ్చింది. బక్కచిక్కి గుంటలుపడిన చెక్కిళ్ళమీదుగా కన్నీళ్ళు కారుతుండగా, ఎఱ్ఱబారిన కళ్ళతో కాట్లకుక్కలా, మీదపడి కరుస్తున్నట్లు "వెధవజన్మ! కన్నబిడ్డకు రోగంవస్తే మందిప్పిచ్చుకునే గతికూడా లేదు ఇంతోటి సౌభాగ్యానికే పదివేలు కట్నం అర్పించుకోవలసివచ్చింది! ప—ది—వే—లు! ఆ డబ్బుతో నన్ను చదివించినా బాగుండేది. ఉద్యోగం చేసుకుని హాయిగా నా పిల్లల్ని పెంచుకునే దానిని. ఇలా కూటికీ, గుడ్డకూ కటకటలాడవలసిన అవస్థ తప్పేది! ఛీ!ఛీ!" అంది.

ఆ "ఛీ! ఛీ!" తనను చూస్తోనే అంది. ఒక్కమాటకు సమాధానంచెప్పలేకపోయాడు. అపరాధిలా తల వంచుకున్నాడు. తను అపరాధా? తనుచేసిన అపరాధమేముంది? మంచి బాలుడిలా తల్లిదండ్రుల మాట వింటూ బుద్ధిగా చదువుకున్నాడు-బి.పి, ఎస్.పి సర్టిఫికేట్లు లేకపోవటంవల్ల బి.ఇ.లో సీట్ రాలేదు బి.కాం లో చేరాడు. ఫస్ట్‌క్లాసులో పాసయ్యాడు. యం. కాం కూడా ఫస్టుక్లాసులో పాసయ్యాడు. అప్పటినుంచీ ఉద్యోగప్రయత్నంలో రెండేళ్ళు తిరిగి తిరిగి విసిగి వేసారి, చివరికి శ్రీనివాసా ఎంటర్ ప్రైసెస్‌లో అకౌంటెంట్‌గా చేరాడు. ప్రేమా, గీమా అంటూ వెధవవేషాలు వెయ్యకుండా తల్లిదండ్రులు చూసిన సంబంధాన్ని అతి బుద్ధిగా పెళ్ళిచేసుకున్నాడు. ఉభయపక్షాలూ ఏం మాట్లాడుకున్నారో అతనికి తెలియదు. పెళ్ళయిన మరునాటి నుంచీ భార్య "పదివేలు తీసుకుని...." అని దెప్పుతుంటేనే పదివేలు కట్నం తీసుకున్నట్లు తెలిసింది. ఆ పదివేలల్లో ఒక్కరూపాయి అతడిచేతిలో పడలేదు. బుద్ధిమంతుడైన పుత్రరత్నంగా తండ్రిని అడగలేకపోయినా, తల్లిని అడిగాడు వీలు చూసుకుని—

"ఇంకా ఎక్కడి పదివేలురా! పెళ్ళి ఖర్చులే మూడువేలయ్యాయి, ప్రయాణం ఖర్చులతో కలిసి, అమ్మాయికి నగలకీ, చీరలకీ. నాలుగు వేలిచ్చాం!—

మన అమ్మాయి పెళ్ళికిచేసిన పదివేల అప్పులో మిగిలిన మూడువేలూ తీర్చగా, ఇంకా ఏడువేలివ్వాలి!" అంటూ కళ్ళు తుడుచుకుంది—

ఇంకా ఏదైనా మాట్లాడటానికి గుండె ధైర్యం చాలక, చల్లగా అక్కడినుంచి జారుకున్నాడు—

శ్రీనివాసా ఎంటర్‌ప్రైసెస్‌లో పని



కుప్పలు తిప్పలుగా ఉంటుంది. ఉద్యో ్యులు మాత్రం తగినంతమంది లేరు. వేసుకో దు-జీతాలు ఇవ్వవలసి వస్తుందని — ఆ చేత ఒక్కొక్క ఉద్యోగి ముగ్గురు ఉద్యోగు పని చెయ్యవలసి వస్తుంది. ఉదయం ి మ్మి దింటికి ఆఫీసుకి వెళ్తే ఒక్కొక్క సారి ఆఫీసునుంచి బయటపడేసరికి రాత్రి పది అవుతుంది. ఇంచుమించు అక్కడి ఉ్ ్యగు లందరికీ కడుపుమంటగానే వుంది. ఏం చెయ్యగలరు? ప్రైవేట్ సంస్థ-ఇష్టంలేక ోతే పని మానెయ్యమంటారు! పని మానేస్తే మరొక ఉద్యోగం దొరకవద్దూ? అందరూ సాయశక్తులా మరొక ఉద్యోగంకోసం ప్రయత్నాలు చేస్తునేవున్నారు. మరల్లాగ బ్రతుకుతూనే ఉన్నారు.

"ఒక సినిమాలేదు-ఒక సరదాలేదు-ఒక ఆదివారమని లేదు-సెలవురోజని లేదు-పది వేలూ సమరించుకుని, వంటింట్లో పొయ్యి దగ్గిర మగ్గిపోమని రాసాడు, భగవంతుడు, నా ముఖాన ." అని సణుక్కుంటూ వస్తుంది భార్య, రోజూ పడకగదిలోకి-ఆ సణుగుడు అతనికి బాగా అలవాటైపోయి, అతడి జీవితానికి ఒక విధమైని నేపథ్య సంగీతంలాగ తయారయింది-ఎప్పుడైనా భార్య సణగకపోతే, అతడికి వెలితిగా తోచి "ఏం వంట్లో బాగోలేదా?" అంటాడు.


ఆ సణుగులూ, సతాయింపులూ మధ్యే ఆ భార్యాభర్తలు ఇద్దరు పిల్లల్ని కన్నారు. మొదటి కాన్పు సవ్యంగానే జరిగింది కాని, రెండవసారి కడుపులో వున్నప్పటి నుంచీ జబ్బులే! ఎప్పటికప్పుడు ప్రాణం పోతుందని పించటం! చూస్తూ చూస్తూ భార్యను చంపుకోలేడు కదా! మందులకూ మాకులకూ అప్పులు చెయ్యక తప్పలేదు. డాక్టర్లు పళ్ళూ, పాలూ తీసుకోమంటారు. విశ్రాంతి కావాలంటారు. డాక్టరుముందు తలూపుతారు - ఇంటికొచ్చాక మామూలే! దోసకాయ పచ్చడో, చింతకాయ పచ్చడో ఆధరువు, చారునీళ్ళూ. నీళ్ళ మజ్జిగ ఇంటెడు చాకిరీ చివరకు వారపత్రిక తిరగేసే తీరికకూడా ఉండదు. నీళ్లు తెల్లవారుజామున వస్తాయి-తెల్లవారగానే ఆగిపోతాయి. అంచేత తెల్లవారుజామున లేవాలి-పరమేశం రాత్రి పది దాటాక కాని రాడు-అప్పటివరకు పడుకోవటానికి వీల్లేదు. కూతురు పుడుతూనే పుట్టెడు రోగాలతో పుట్టింది. అటు తల్లికీ, ఇటు బిడ్డకీ వైద్యాలు చేయించటం, మందులు కొనడంతోనే పరమేశం జీతంలో సగానికి పైగా అయిపోగా ఏ నెల కానెల అప్పుల్లో తేలుతున్నాడు.

పదేళ్లు వచ్చినా కూతురు కోలుకోలేదు. ఎలాగో రెండోక్లాసులోకి వచ్చింది. 'హమ్మయ్య' అనుకోబోతూ వుండగానే గుండెజబ్బు పట్టుకుంది. అనుకోకూడదు కాని ఆ భగవంతుడే బిడ్డను తీసుకుపోతే, ఒక్క ఏడుపేడ్చి ఊరుకోవచ్చు—కానీ, చూస్తూ చూస్తూ 'చస్తే చావనీ' అని మందులు కొనకుండా వుండగలడా? ఈ గుండెజబ్బు వచ్చినప్పటి నుంచీ, అటు డాక్టర్ ఫీజులూ, ఇటు మందుల ఖర్చులూ కూడా విపరీతంగా అవుతున్నాయి. ఆ నాడు ఫస్టుతారీఖు—ఎంతో ఆశగా ఆరాటంగా జీతంకోసం ఎదురుచూస్తున్నాడు. హెడ్‌గుమాస్తా జీతం చేతిలో పెట్టినట్లే పెట్టి "ఒక పాతిక రూపాయలిలా ఇయ్యి" అన్నారు చెయ్యి జాపుతూ దబాయింపుగా. పరమేశం గుండె గుభిల్లుమంది. అప్పటికే రిజిస్టర్‌లలో ఏడువందలకు సంతకాలు పెట్టించుకుని నాలుగువందలు చేతులో పెడుతున్నారు. నోరు మెదపటానికిలేదు. ఎవడితో మొరపెట్టుకోవాలో తెలీదు. శ్రీనివాసరావు కొత్తమేడ కళ్ళు చెదిరే రంగులతో ధగధగలాడుతోంటే పొడికళ్ళతో చూడటం తప్ప చెయ్యగలిగిందేమీ లేదు-మళ్ళీ ఈ పాతిక కోత దేనికి? హెడ్‌గుమాస్తా నిర్లక్ష్యంగా చెప్పాడు. "మన శ్రీనివాసరావుగారు లోకకల్యాణం కోసం స్వామీ జయానంద గారిచేత యజ్ఞం చేయిస్తున్నారయ్యా! రెండు వేలు పోగవ్వాలి! అంచేత అందరూ తలా ఒక టికట్టూ తీసుకోవాలసిందే? ఇందులో మోసం ఏంలేదు. ఇదుగో రసీదు!"

పరమేశానికి కళ్ళలో నీళ్లు తిరిగిపోతున్నాయి. ప్రస్తుతం అతడున్న పరిస్థితుల్లో ఆ పాతికరూపాయలూ, పాతిక వేలలాగ కనిపిస్తున్నాయి. "నాకు ఇలాంటి భక్తీ గిక్తీ లేదండీ! నేను టికట్ కొనలేను" అనేసాడు తెగించి మనసులో చెంపలేసుకుంటూనే. అవునుమరి,ఆపదల్లో దేవుణ్ణి నమ్ముకుంటాం. ఆ దేవుడు కూడా డబ్బు తెమ్మంటే యిక దేవుణ్ని కాదనక చేసేదేముందీ?

"నీకు భక్తి వుందా లేదా అన్నది క్వొశ్చన్ కాదోయ్! శ్రీనివాసరావుగారు యజ్ఞం చేయించాలని అనుకున్నారన్నది పాయింట్! అర్థమయిందా?" అని తన జోక్‌కి తనే నవ్వుకున్నాడు హెడ్‌క్లర్క్-పరమేశం ఏడుపు ముఖం చూస్తోంటే, అతడికింకా నవ్వొస్తోంది.

జీతం తీసుకుంటూనే పాతికరూపాయలు అలా అర్పించుకున్నాడు. ఇంటికి చేరుకోకుండానే అప్పులక్రింద మరో రెండువందలు ఎగిరిపోయాయి. మిగిలిన నూటడెభై అయిదూ మూడురోజులలో ఎగిరిపోగా, నాలుగో తారీఖు కల్లా జేబులు ఖాళీ అయిపోయి అప్పులకోసం బయలుదేరవలసి వచ్చింది. ఈ సమయంలో మళ్ళీ కూతురికి ఉద్ధృతంగా గుండెపోటు వచ్చింది. డాక్టర్‌కి చూపిద్దామన్నా, మందు



లిప్పిద్దామన్నా. అప్పు పుట్టటంలేదు. కూతురి
బాధ చూడలేకపోతున్నాడు. మరీ, రోజు
కూతురు దీనంగా "ఒక్కసారి చచ్చి గోయేం
దుకు మందు లేదా నాన్నా?" అని అడుగు
తోంటే, మనసుమ రంపాలతో కో న్నట్లే
వుంది.

ఆఫీసులో ఎవరో అన్నారు, సా మివారు
చాలా మహాత్మ వున్నవారనీ, ఆయన ఇచ్చిన
తీర్థం యెటువంటి రోగాలనయి తగ్గి
స్తుందనీ....

"వాకు శక్తి గిక్తి లేద న్న వా పంచ
పాత్ర పట్టుకుని యజ్ఞశాలలోకి వ్చాడు.
బాధతో విలవిలలాడుతున్న కూతు ఏదో
ఒకటి పొయ్యద్దా మరి? శ్రద్ధగా స్వామి
వారి ఉపన్యాసం వినాలనే వుంది. క , కోతి
మనసు ఇష్టం వచ్చినట్లు పరుగులు స్తోంది.
ఉపన్యాసం పూర్తయింది. సా మివారు
స్వయంగా తీర్థం యిస్తోన్నారు. పులాట
ప్రారంభమయింది. వాలంటీర్లు ందరు
కర్రలతో వచ్చి అతి కష్టంమీద జనాన్ని
క్యూలో పెట్టటానికి ప్రయత్ని న్నారు.
కొర్లేటి చాంతాడులాగ పెరిగిపోతో క్యూ.
ఆ క్యూలో ఎక్కడో చివర వునా పర
మేశం. అతడికి కళ్ళు తిరిగిపోత న్నాయి.
ఆ క్యూని అలాగే వుంచి ముందు వి.పిలకి
సగౌరవంగా తీర్థాలిస్తోన్నారు స్వామీజీ.
వి.ఐ.పి.లందరూ వెళ్ళిపోయాక, క్యూలో
ముందున్న అయిదారుగురికి తీర్థం ఇచ్చి,
మిగిలినవారికి తీర్థం ఇచ్చే బాధ్య శిష్యుల
కప్పగించి వెళ్ళిపోయారు స్వామీ . అతి
కష్టంమీద పంచపాత్రలో తీర్థం యించు
కుని, కొంత కిందా మీదా తొణుకి పండగా
అతిజాగ్రత్తగా ఇంటికి తీసు వ్చాడు.
తండ్రిని చూడగానే అతినీరసంగా లకలేక
పలకలేక "నాన్నా!"అంది కూతురు ఆ పసి
పిల్ల గుండెలు ఎగిరెగిరి పడు న్నాయి.

నోట్లోంచి చొంగ కారుతోంది. తల్లి పక్కన
కూచుని ఆ చొంగ తుడుస్తోంది.

"తెచ్చానమ్మా! నీకు తీర్థం తెచ్చేశాను"
అంటూ నోరు తెరవలేకపోతున్న ఆ పిల్ల
గొంతు బలవంతాన తెరిచి తీర్థం నోట్లో
పోశాడు. ఆపిల్ల రెండు గుక్కలు మింగింది
అంతే! కళ్ళు తేలేసింది. ఇంట్లో అంతా
ఘొల్లుమన్నారు. పరమేశానికి ఏడుపు రావ
టము లేదు. ప్రాణంలేని బిడ్డ శవం వంక
ఇదంతా నిజమా? మిథ్యా? అంటున్నట్టు
అయోమయంగా చూస్తూన్నాడు. ఆ పాతిక
రూపాయలూ తన దగ్గరనుంచి టికెట్ కోసం
గుంజుకోకపోతే ఆ పాతిక రూపాయలతో
బిడ్డకు మందులు కొని వుంటే....

తన బిడ్డ చచ్చిపోలేదు. హత్య చేయ
బడింది. ఎవరు హత్య చేశారు? ఆ పాపం
ఎవ్వరిది? ఏడుపులు కాస్త తగ్గాయి. "తరు
వాత కార్యక్రమం చూడండి" అంటు
న్నారు ఎవరో....

అవును! జగత్తు అంతా మిధ్య అవునో
కాదో కాని, చచ్చిపోయిన శవానికి సంస్కా
రము చేయకపోతే, కుళ్ళి వాసన రావటం
మాత్రం మిధ్యకాదు. బిడ్డ వైద్యానికి అంటే
అప్పుదొరకలేదు కాని, శవ సంస్కారానికి
అంటే అప్పు తప్పకుండా దొరుకుతుంది.
లోకానికి చచ్చిపోయిన వాళ్ళంటే అంత
సానుభూతి!

చిరిగిపోయి కుట్లుపడి, పాదాలను బయ
టికి రాయీ రప్పానుండి రక్షించటానికి

మారుగా పాదాలను అందిన చోటల్లా
చురుక్కు చురుక్కున కుడుతోన్న పాద రక్ష
లను కేవలం సభ్యత కోసం తొడుక్కుని
అప్పుకోసం బయలుదేరాడు పరమేశం.

పరమేశంలాంటి తన గుమస్తాలందరి
దగ్గిరా చెవులు పిండి వసూలు చేసినడబ్బుతో
ఘనంగా యజ్ఞం చేయిస్తూ స్వామీజీ పక్కన
అగ్రాసనంలో కూచున్నాడు పరపతి కుడు
శ్రీనివాసరావు. లోక కల్యాణం కోరి
స్వామీజీ వేదమంత్రాలతో హోమాలు చేస్తు
న్నారు. □

